# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## ధరణి తీసేస్తే బతుకులు ఆగమే..



కాంగ్రెస్ గెలిస్తే ధరణి తీసేస్తామంటున్నారు. రైతు లకు అయితే ధరణి ఉండాలి కాంగ్రెస్ పోవాలి. పాత వీఆర్వో పద్ధతి చేస్తే రైతు లు మళ్లీ ఆఫీసులో చుట్టూ తిరిగి వాళ్లు అడిగినంత డ బ్బు చేతిలో పెట్టి పని చేసుకోవాల్సిన పరిస్థితి వస్త ది. ప్రజలు రైతులు ఇబ్బం ది పడొద్దన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ధర ణి పోర్టల్‌ను తీసుకొచ్చారు. మీసేవలో స్లాట్ బుక్ చేసుకొని తాసీల్దార్ కార్యాలయానికి వెళ్తే గంటలో రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకుని వెంటనే ఈ-పాస్‌బు క్‌ను తీసుకుంటున్నాం. ఇంత మంచిగా పని జరుగుతుంటే ఇప్పుడు కాంగ్రెస్ వచ్చి ధరణి తీసేస్తాం అని రైతు లను ముంచే మాటలు మాట్లాడుతున్నారు. ధరణిని తీసేస్తే బతుకులు ఆగమవుతాయి. రైతులకు వ్యవసాయానికి మంచి చేసే వాళ్లు కావాలని ముంచే వాళ్లు ఎందుకు. రైతుల కంటే కాంగ్రెస్ వాళ్లకు అధికారం మీద ప్రేమ ఎక్కువైంది. పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని కాంగ్రెస్ విశ్వ ప్రయత్నం చేస్తుంది. పట్వారీ వ్యవస్థ వల్ల రైతులు ఎంత ఇబ్బంది పడ్డారో గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లో రైతులు చూశారు. మళ్లీ అలాంటి గోస రైతులకు ఉండకూడదని కేసీఆర్ ప్రభుత్వం ధరణి తీసుకొచ్చారు. రైతులకు మంచి చేసే కేసీఆర్ ప్రభుత్వానికి రైతులమంతా అండగా ఉంటాం.

**- చాకలి వెంకటేశ్, రైతు, కృష్ణ మండలం, నారాయణపేట జిల్లా**

## మా భూములు భద్రంగా ఉన్నాయి



తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణితో భూములు భద్రంగా ఉన్నాయి. గత ప్రభుత్వ హయంలో రైతుల భూములు పటేల్, పట్వారీలు ఒకరి భూమిని మరొకరిపై రాసి ముప్పు తిప్పలు పెట్టేవారు. దీంతో ఎప్పుడు రైతులు పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగుతూ సమయం వృథా చేసుకునే వారు. ఇప్పుడు ధరణి వచ్చిన తర్వాత గ్రామాల్లో అలాంటి తగాదాలు లేవు. ఎవరైనా భూమి కొనాలన్నా, అమ్మాలన్నా హక్కు దారి వచ్చి వేలి ముద్ర వేస్తేనే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అవుతున్నది. అప్పట్లో ఈ పనులకు రోజుల తరబడి తిరగితే గాని అయ్యేది కాదు. ఇప్పుడు రోజు, గంటల్లో అవుతున్నది. ధరణిని యథావిధిగా కొనసాగాలి. సీఎంగా మళ్లీ కేసీఆర్ సారే ఉండాలి.

**- రాజేందర్‌గౌడ్, రైతు, పోలేపల్లి, బల్మూర్ మండలం**

## పొలాల వద్ద పడిగాపులు తప్పాయి..



తెలంగాణ ప్రభుత్వంలో నిరంతరంగా 24 గంటల విద్యుత్ సరఫరాతో మోటర్ల దగ్గర తెల్లవార్లు పడిగాపులు గాసే బాధ తప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడు కరెంటు వస్తుందో తెలియని పరిస్థితి. లో ఓల్టేజ్ సమస్యతో మోటర్లు కాలిపోయి అనేక ఇబ్బందులు చూసాం. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అంటున్నారు. మూడు గంటలే కరెంటు ఇస్తామని చెప్పుతున్నారు. 10హెచ్‌పీ మోటర్లు కొనుగోలు చేయాలంటే రైతుల ఆర్థిక పరిస్థితి అంతంతగా ఉంటుంది. హై పవర్ మోటర్లు పెట్టుకుంటే మోటర్లు కాలిపోయి అప్పుల బాధ పెరుగుతుంది. ఇప్పుడు కరెంటు సమస్య తగ్గి రెండు పంటలకు కరెంటు నిరంతరం వస్తుండడంతో పంటలు పండించుకుంటున్నాం. కాంగ్రెస్ వస్తే ఒక్క పంట కూడా సక్కగా పండించుకొని రోజులు వస్తాయి. తలుచుకుంటేనే భయమేస్తుంది.

**- రాములు, రైతు, కొత్త యాపట్ల, పెద్దకొత్తపల్లి మండలం**

## ఇక అంతా దళారుల పెత్తనమే..



కాంగ్రెస్ నాయకులు ధరణి తీసివేస్తామంటే తాసీల్దార్ కార్యాలయంలో దళారుల పెత్తనమే నడుస్తుంది. గ్రామాల్లో భూ సమస్యల తగాదా పెరిగి పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి వస్తది. తెలంగాణ ప్రభుత్వం రైతులకు భూ సమస్యలు లేకుండా చేయాలని ధరణిని సీఎం కేసీఆర్ తీసుకొచ్చారు. దీంతో రైతుల భూముల వివరాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాసీల్దార్ కార్యాలయంలోనే రిజిస్ట్రేషన్లు భూమి మార్పిడి ప్రక్రియలు సులువుగా అవుతున్నా యి. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే భూ సమస్యలు మళ్లీ మొదటికొస్తా యి. పాత పద్ధతి అంటే మళ్లీ కష్టాలు కొన్ని తెచ్చుకోవడమే అవుతుంది. సీఎం కేసీఆర్ సారే మళ్లీ అధికారంలో ఉండాలి. ధరణిని కొనసాగించాలి.

**-శ్రీనివాస్‌రెడ్డి, రైతు, నక్కలపల్లి, పెద్దకొత్తపల్లి మండలం**

## మళ్లీ ఇన్వర్టర్లు కాలమొస్తది..



కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో కరెంట్ కష్టాలు చెప్పలేనివి. సేన్ల కు నీరు పారించుకునే సమస్యతో పాటు నిత్య జీవితంలో కరెంట్ సరఫరా సరిగ్గా గాక సామన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డా రు. ఎండాకాలం వస్తే కరెంట్ సమస్య ఎక్కువగా ఉండేది. కాస్తో కూస్తో ఆర్థికంగా ఉన్నవా రు ఇండ్లలో ఇన్వర్టర్లు బిగించు కునేవారు. స్థోమత ఉన్నవారు ఒకే దఫా చెల్లించి కొంటే, మరికొందరు వాయిదాల పద్ధతిలో కొనేవారు. ఆర్థికంగా లేనివారు రాజీపడి ఇబ్బందులను భరించేవారు. అప్పట్లో ఇన్వర్టర్లు హాట్‌కేకుల్లా అమ్ముడయ్యేవి. సాధారణంగా పల్లెల్లో ఎండాకాలం వచ్చిందంటే కరెంట్ సరఫరా అస్తవ్యస్థంగా ఉండేది. ఎండవేడిమి, ఉక్కపోతకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. శుభకార్యాలు చేయాలన్నా, ఫంక్షన్లు చేయాలన్నా కరెంట్ ఇబ్బందులు తప్పేవి కావు. పిల్లలు చదువులకూ ఇబ్బందులే. జిరాక్స్ కోసం షాప్‌కు వెళ్తే కరెంట్ లేదు.. ఇన్వర్టర్ కరెంట్ ఉంది ఒక కాపీ రూ.5 అని డిమాండ్ చేసి తీసుకునేవారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినంక ముఖ్యమంత్రి కేసీఆర్ తక్కువకాలంలోనే విద్యుత్ సమస్యను పరిష్కరించి గ్రామాల్లో వెలుగులు నింపారు. ప్రస్తుతం రైతులు, సామాన్య ప్రజలకు కరెంట్ కష్టాలు తొలగిపోయాయి. రాత్రయితే విద్యుత్ కాంతుల్లో మెరుస్తున్నాయి. చిమ్మచీకట్లను పారదోలిన కేసీఆర్‌ను మళ్లీ ఆశీర్వదించడం ఖాయం.

**- రామన్‌గౌడ్, మునుగాల, ఇటిక్యాల మండలం**

# ఎన్కటి రోజులొస్తయ్..

- మూడు గంటల కరెంట్ అంటే మూతిమీద కొడ్తం
- వ్యవసాయానికి ‘టెన్’షన్ వద్దంటున్న భూమిపుత్రులు
- తెలంగాణ ఇస్తున్న 24గంటల ఉచిత కరెంటే సరిపోతుందని కర్షకుల ఆనందం
- ధరణితో ధనాధన్‌గా రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు
- వ్యవసాయాన్ని ఆగం చేయాలని చూస్తే కాంగ్రెస్‌కు ఓటుతో గుణపాఠం చెబుతామని రైతుల హెచ్చరిక

## 3 గంటల కరెంట్‌తో రైతుకు కన్నీరే..



3 గంటల కరెంట్ ఇస్తే రైతులు వ్యవసాయం మానుకోవాల్సిందే.. ఆ కరెంట్‌తో రైతులకు కన్నీరు తప్ప మిగిలేదేమి లేదు. 3 గంటలంటే 5 హెచ్‌పీ మోటరు బదులు 10 హెచ్‌పీ మోటరు పెట్టాలి. 3 గంటల కరెంట్‌తో రైతులందరూ 10 హెచ్‌పీ మోటరు వాడితే రైతులందరూ ఒకే సారి మోటరు ఆన్ చేస్తే లోడ్ ఎక్కువై మోటరు, వైరు, ఒక్కోసారి ట్రాన్స్‌ఫార్మర్ కూడా కాలిపోతుంది. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న పని. రైతులు వ్యవసాయం మానుకొని ఏదైనా కంపెనీల చుట్టూ పని చేయడానికి పోవాల్సి వస్తుంది. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులు కష్టాలు తెలుసుకొని ఇస్తున్న 24గంటల కరెంట్‌తోని వ్యవసా యం చేసుకొని హాయిగా జీవితం వెళ్లదీసుకుం టున్నాం. మళ్లీ కాంగ్రెస్ పాలన వస్తే గతంలో ఎదురైన కరెంట్ కష్టాలు మళ్లీ వస్తాయి. 3 గంటల కరెంట్‌తో పంటలు పండించలేం, కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మటానికి మేము ఏం తిక్కోళ్లం కాదు. మా బతుకులు బాగు చేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అందుకే సీఎం కేసీఆర్ వెంటే రైతులందరం ఉంటాం.

**- నేనావత్ దేశ్య, రైతు, సాకిబండతండా, ఆమనగల్లు**

## కష్టాలు కొని తెచ్చుకోవద్దు..



50 ఏండ్ల నుంచి వ్యవసాయ పనులు చేస్తున్నాను. రైతులకు మేలు చేసిన నాయకులెవరినీ చూడలేదు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాకే రైతులకు కరెంట్ కష్టాలు తీరాయి. ఇంత సంతోషంగా రైతులు ఎప్పుడూ వ్యవసాయం చేసుకోలేదు. వ్యవసాయానికి సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుతున్నాయి. రైతులు అప్పుల పాలుకాకుండా రైతు బంధు అందిస్తున్నారు. దీంతో రైతులు షావుకార్ల వద్దకు పోకుండా సొంత కాళ్లపై నిలబడి ధైర్యంగా తలెత్తుకొని తిరుగుతున్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ సరిగ్గా లేక పంటలు సరిగ్గా పండేవి కాదు. లో ఓల్టేజీ కరెంట్‌తో మోటర్లు కాలిపోయి పంటకు నీళ్లు అందక సగం పొలం ఎండిపోయేది. చేనుకు నీళ్లు అందించేందుకు ఇబ్బందులు పడేటోళ్లం. కేసీఆర్ ప్రభుత్వం వచ్చక పగటిపూటనే నాణ్యమైన కరెంట్ అందించడంతో మంచిగా పంటలు పండించుకుంటున్నాం. రైతుల మేలు కోసం 24 గంటల కరెంట్ అందించే బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉండాలి. మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటలు నమ్మితే రైతులు కష్టాలు కొని తెచ్చుకున్నట్టే.

**- బోడ రాములు, రైతు, రాజాపూర్ గ్రామం**

## 3గంటల కరెంట్‌తో కష్టాలే..



తెలంగాణ రాకముందు సేద్యం చేద్దామంటే ఎన్నో కష్టాలు పడుతూ చేసేటోళ్లం. గతంలో ఒక వారం పగటి పూట, మరో వారం రాత్రికి కరెంట్ ఉండేది. దీంతో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎదురు చూసేవాళ్లం. ఒక్కో వారంలో రాత్రి 12గంటలకు వచ్చేది. ఆ సమయంలో పాములు కాటేస్తాయే లేదా అడవి జీవులు దాడులు చేస్తాయే, కరెంట్ షాక్ కొడుతుందో తెలియక చాలా కష్టాలు పడ్డాం. తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ రైతులు పడుతున్న గోస చూసి 24గంటల ఉచిత కరెంట్ ఇస్తుండు. కరెంట్ గురించి ఎదురు చూసేదే లేదు. ఇప్పుడేమో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3 గంటలే కరెంట్ ఇస్తామని రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ఇంతకు ముందు పడ్డ గోస మళ్లీ వస్తది.

**– మోట లక్ష్మయ్య, రైతు, లింగాల మండలం**